# కృష్ణపక్షం

## సాహితీ వ్యాసాలు

## కృష్ణుడు

ఎమెస్కో

# నిప్పు రవ్వలు


1. కోయీ హస్ రహాహై, కోయీ రో రహా హై.. 7
2. ఏమైనా మారిందా? 11
3. రాలిన ఆకులకు లెక్కలేవీ? 15
4. ప్రశ్నల రెపరెపలు 18
5. నాకు ఊపిరి కావాలి 22
6. జీవించడం కోసం పరిమళించు! 25
7. నిత్యం జీవించే ప్రేమికుడు 30
8. పాదాల క్రింద నలగని ఆకు 36
9. అనంతమూర్తి అనిర్దిష్ట యాత్ర 40
10. లక్నో వీథిలో ఒక కవి 45
11. 'కోయీ అకేలా హై కహా..' 51
12. సూర్యోదయంలో మెరిసే వసంత మేఘం 55
13. భాషా సాహిత్య సముద్రం చేరా 67
14. మరిచిపోలేని కవి 75
15. ఆయనది మనిషిని కలిసినట్లుండే కవిత్వం 84
16. సిద్ధలింగయ్య లాంటి కవిత్వం కావాలి 89
17. సూఫీ బైరన్ అఫ్సర్ 97
18. 'అనంతం'లో దాగిన అనంత వ్యక్తిత్వం 103
19. ఒక పరిమళం, ఒక ఊపిరి వెచ్చదనం! 107
20. సాహితీ సెంద్రవంక 110

21. నిత్యం రగిలే బడబాగ్ని 113
22. ఎర్రటి ఎన్నియల్లో ఎన్‌కే 120
23. మౌనాన్ని ధ్వంసం చేసే కవి 127
24. జ్వలిస్తున్న సత్యం 133
25. గోడలకు ఊచలు 137
26. నిజంగా కవి వే ! 142
27. మనసున్న ముగ్గురు కవులు 148
28. అందుకోండయ్యా పరిపరి దండాలు.. 155
29. ఈ ప్రకంపనలు ఆగేదెప్పుడు? 162
30. దేహమే మొదలు, దేహమే చివరా!! 168
31. ప్రపంచాన్ని ప్రశ్నిస్తున్న పాలమూరు 172
32. ఇదేం రాజ్యాంగ నైతికత? 177
33. నిత్య ఆధునికుడు గురజాడ 183
34. రెండు సముద్రాలు, రెండు ఆకాశాలు, రెండు సమావేశాలు 190
35. ఆ ఎంట్రీ ఒక మెరుపు, కొత్త మలుపు! 198
36. కవిత్వాన్ని జీవితంలో భాగంగా మార్చిన వేదిక 202
37. కవీ, పత్రికా రచయిత ఒక్కడే అయితే ఆ బాధ వర్ణనాతీతం 205

# కోయీ హస్ రహాహై, కోయీ రో రహా హై..

సిద్ధాంతం మనుషులపై పట్టు సంపాదించినప్పుడు అది భౌతిక శక్తిగా మారుతుంది.. అన్నాడొక మహానుభావుడు. చెట్లు కూలుతున్న చప్పుడుది ఏ సిద్ధాంతం? మనుషులు శవాలై బుడగలుగా మారినప్పుడు ఆ నీరు దుర్వాసన కొట్టినప్పుడు ఏ సిద్ధాంతం?

కళ ఒక మాంత్రిక శక్తి నుంచి వచ్చిందన్నాడు మరో మహానుభావుడు. కళాకారుడు ఒక ఆదిమ మాంత్రికుడై జనాన్ని మంత్రముగ్ధులు చేసే సామాజిక కర్తవ్యాన్ని నెరవేర్చాలన్నాడాయన. కళలో మర్మజ్ఞానాన్ని జీర్ణించుకుని అక్షరాల్లో, చక్షువుల్లో, కదలికలో, హృదయ స్పందనలో వ్యక్తీకరించి నీ అడుగుల చప్పుడులో వేలాది మంది అడుగుల చప్పుడు విలీనం కాలేనప్పుడు అదేం కళ?

మనిషి బాధను భరించలేనప్పుడు ఆ బాధను వ్యక్తీకరించేందుకు ప్రకృతి మనకు కళ్లనీళ్లను ఇచ్చింది. నా ఆవేదనలోని అగాధమైన లోతును చెప్పేందుకు నాకు స్వరాన్నీ, భాషనూ ఇచ్చింది. 'మనిషి తన బాధలో మౌనంగా ఘూర్ణిల్లినప్పుడు నా వేదనను ఉచ్చరించగల కళను దేవుడు నాకు కానుకగా ఇచ్చాడు.' అన్నాడు జర్మన్ తత్వవేత్త, కవి గోథే. మరో ఇటాలియన్ కవి టాస్సో గురించి రాస్తూ..

హృదయాన్ని పలికించగల కళ, కళ్లనీళ్లు అక్షరాలుగా మారగలిగిన కళ, అగాధమైనలోతును అభివర్ణించగల స్వర భాషా మిళితమైన కళ గురించి నేను ఎదురు చూస్తున్నాను.

రోడ్డు ప్రక్కన 20 ఏళ్ల యువకుడు వాహనం ఢీకొంటే తలపగిలి రెక్కలు తెగిన పక్షిలా కొట్టుకుంటుంటాడు. చుట్టూ ఉన్న మనుషులు మొబైల్స్‌లో ఆ దృశ్యాన్ని చిత్రీకరిస్తుంటారు వాట్సాప్‌లో పంపించేందుకు. పోలీసులు ఈ ప్రమాదం తమ పరిధిలోకి వస్తుందో కాదో చర్చించుకుంటారు. రాజకీయ నాయకులు ప్రభుత్వం విఫలమైందని ప్రకటనలు గుప్పిస్తుంటారు. ఈ దుర్భర, దుస్సహ, దుర్మార్గ